# పెళ్ళికి ముందు కౌగిలి విందు

కథ

పి. బాబురావు

**వాతావరణం చల్లగా ఉంది. మేఘాలన్నీ మబ్బును మూసి తమ ఉనికిని చాటుతున్నాయి. అవి పరుగిడుతూ జనాలను పరుగు తీయమని చెబుతున్నట్లు మెల మెల్లగా సన్నని చినుకులతో చిన్నగా వాన మొదలైయింది.**

కిటికీలోంచి తదేకంగా చూస్తున్న ప్రదీప్‌కి బయట హడావిడిగా తిరుగుతున్న జనాలను పరిశీలనగా చూస్తున్నాడు... చల్లని వానలోన వెచ్చటి కోర్కెలను తీర్చుకొనే ముచ్చటైన జంటలు కానరావేం...? అని మనసులో అనుకొని ఉండబట్టలేక తాజా వీక్లీ ఒక దానిని తీసుకొని పేజీలను తిరగవేస్తున్నంతలోనే కాలింగ్‌బెల్ మ్రోతతో అతని దృష్టి అటువైపుగా మరల్చి, పుస్తకాన్ని టేబుల్‌పై పెట్టి అర్ధనగ్న శరీరంపై టవల్ కప్పుకొని, తలుపు తీశాడు. చమక్ చమక్ మనే అందాలతో, తడిసి తడిసి ముద్దైన ఎద గుర్తులతో, మెరుపు తీగవలె, వలపు దీపమల్లే వచ్చి నిల్చింది పదహారు వసంతాల తన మరదలు సుధ, తన జీవన సుధ.

"అయ్యో తడిసి వచ్చావా?" అని ప్రదీప్ అనగానే "ఔను" అన్నట్లుగా తల ఊపి "కాదు వస్తుంటేనే తడిశా" అని కొంటెగా సమాధానమిచ్చింది.

"అబ్బో! భలే మాటలాడినే" అని లోలోన అనుకొని "ఔను ఆడపిల్లవు కదా! యని ఆ చినుకులు చూడు నీ వెంటపడి , ఎవరి కంట పడక, నీ ఒంటిని ఏలుతున్నాయ్."

"ఏయ్! ఏంటా! వెంటా కంటా?" అని సుధ కసిరింది ముద్దుగా.

"నిజం కదా! ఆ చినుకులు చూడు నీ మీద పడి ఎలా స్వారి చేస్తున్నాయో? తల మీద పడిన చినుకులు నిలువెల్లా నీ తనువు దోచుకొని— తమ పని ముగించుకొని పోతున్నాయ్"

"ఆహా...! కవిత్వం గూడ వస్తుందా!"

"కాంతల జూచే కదా కవిత్వం వ్రాసేది."

"ఐతే బావగారు మంచి భావకవి అన్నమాట."

"అన్నమాటే కాదు, ఉన్న మాటే!"

"ఐతే బావగారు, నేను మంచి 'పోజ్ ఎక్స్‌పోజ్' చేస్తే కవిత్వం వ్రాస్తావా!"

"వ్రాయడం కాదు ఆశువుగా చెబుతా."

"ఏది చెప్పు"

"నీ హుక్స్ విప్పు" అని ప్రదీప్ మాట కలిపాడు.

"ఛీ పాడు బుద్ధులు..."

"కాదు పాడి (ధర్మ) బుద్ధులే. ఎందుకంటే సొంత మరదలితో ఆడని సరసం సరసమా!" ఆమె నవ్వి, "చాలించండి మీ లాటానుప్రాస పద ప్రయోగం" అంది.

"సరే చెబుతా రెమ్యూనేషన్‌గా ఏమి ఇస్తావు?"

"ముందు చెప్పండి. తర్వాత అడిగిందిస్తాలే!"

"కురులలో సిరుల చినుకు,
నొసటిపై తిలకం చినుకు,
కనురెప్పలపై కమనీయ చినుకు,
నాసికపై నవ వధువు చినుకు,
చెక్కిలిపై సరసాల చినుకు,
అధరాల ఒంపులో సొంపైన చినుకు,
హృదయ సదనముపైన సంపెంగల చినుకు,
నడుము లోయల్లో నయగారపు చినుకు,
నాభి లోతుల్లో కలువపు చినుకు..."

చెప్పుకుపోసాగాడు ప్రదీప్.

"ఏయ్ ! బావ ఆగు! అలా మెలి మెల్లగా, క్రిందికి దిగి లోలోతుకు ప్రాకకు, నాకు సిగ్గేస్తుంది" అంటూ లోనికి పరుగుతీసి గది అంత చూసి—

"ఔను బావా! అత్తమామలు ఎక్కడికి వెళ్లారు? ఇంట్లో లేరు."

"నీ వచ్చి గంటైయింది ఇప్పుడా అడగడం?"

"ఆ సందర్భం రాలేదు, నీవు రానీయలేదు."

"ఈ రోజు ఉదయమే వూరెళ్లారు, రేపు సాయంత్రం వస్తారు. అందాక మనమిద్దరమే" ఉప్పొంగిపోతూ అన్నాడు ప్రదీప్.

"ఏమైనా పొడి చీరలున్నాయా బావా కట్టుకునేందుకు."

"కట్టుకునేందుకు ఏమీ లేవుగాని ప్రస్తుతం చుట్టుకునేందుకు, తొడుక్కునేందుకు, మాత్రమే ఉన్నాయి."

"అయ్యో! అలా ఐతే ఎలా బావా?"

"ఎలా ఏంటి? ఆ టవల్ చుట్టుకొని, నీ తడిసిన బట్టలు ఆరేదాకా నా ప్యాంటు, చొక్కా వేసుకో..." బాత్‌రూం వైపుకు కళ్ళు తిప్పాడు.

ఆమె బాత్రుంలోకి వెళ్లి తలుపు మూసి టవల్ చుట్టుకొని చీర, లంగా, జాకెట్, బ్రా తీసి గట్టిగా నీళ్లు వచ్చేలాగా పిండి దులుపుతుంది దానికున్న రేకు తలుపు సందులోంచి లోపలి సన్నివేశాన్ని ఆత్రంగా చూస్తున్నాడు అతను. తడిసిన గుడ్డలు దులుపుతుంటే శరీరంలోని కదలికకు నాలుగు రెట్లు అధికంగా ఆమె వక్షోజాలు కదులుతున్నవి. చుట్టుకున్న టవల్ బొడ్డు క్రింది నుండి మోకాళ్లపై వరకే ఉండి

ఒంపు సొంపు ఒయ్యారంగా
ఎత్తు పల్లం శృంగారంగా
మేను ఛాయ బంగారంగా
చూసే చూపు సింగారంగా

మొత్తంగా ముద్దొచ్చే సజీవ శిల్పసుందరిలా, పాలరాతి బొమ్మలా ఉంది విగ్రహం.

చాటు మాటుగా పొంచి రమణీయ దృశ్యాన్ని కన్నంలోంచి చూస్తున్న ప్రదీప్ తేరుకొని, దానికి లోపల బోల్టు లేదన్న విషయం గుర్తొచ్చి సడిచప్పుడు కాకుండ ఒక్కసారిగా రాకెట్‌లా గదిలోకి దూరాడు. ఈ హఠాత్పరిణామానికి నిశ్చేష్టురాలైంది సుధ. ఏవేవో దాచాలని లేకుంటే దోచుకోబడతాయని గ్రహించి, ఎడం చేతిని ఎదలపై నుంచి, కుడి చేతితో క్రింది భాగాన్ని కప్పి తన గోప్యావయవాలకు అడ్డంగా ఉంచిందామె కంగారుగా సైన్సారింగ్ చేయలేని ఆమె చేతులను ప్రక్కకు తోసి ఆశగా ఆమె వంపుల్ని చూసు

*"అయ్యో! అలా ఐతే ఎలా బావా?"*
*"ఎలా ఏంటి? ఆ టవల్ చుట్టుకుని, తడిసిన బట్టలు ఆరేదాక నా ప్యాంటు, చొక్కా వేసుకో"*



కుంటూ తనలోని కోరికను చంపుకోలేక, ఆవేశాన్ని ఆనుకోలేక, ఆగలేక, ఆపుకోక వయసు తెచ్చిన సొగసుల్ని ఎంత కాలం మోస్తావు అన్నట్లుగా ఆమె నెత్తుకొని గిరగిర రెండు చుట్లు తిప్పి నెమ్మదిగా గోడకానించి

ఆమె పాదాల మధ్య తన పాదముంచి,

ఆమె మోకాళ్లకు తన కాళ్లానించి,

ఆమె హృదయానికి అతని హృదయం తోడుంచి,

ఆమె అరచేతులకు తన అరచేతులుంచి...

మెత్తగా మతి మెత్తగా

మత్తుగా గమ్మత్తుగా

సాగిన ఆ మన్మథ కేళివిలాసంలో... ఆమె పదిలపరచిన ప్రాయం వదులుకుంది.

* * *

ఇంట్లోకి అడుగు పెడుతూనే "ఎప్పుడొచ్చావు కోడలుపిల్లా, ఇంటికాడ అంత కుశలమేనా" అని ప్రదీప్ అమ్మ వనజమ్మ అడిగింది.

"రాత్రొచ్చానత్తయ్యా... అంతా బాగానే వున్నారు."

"నీ వొక్కదానివే వచ్చావు, కొంపదీసి బావ గుర్చి కాదుకదా!... అవునూ పరీక్ష పాసయ్యావా?"

"ఫస్ట్‌క్లాసొచ్చిందత్తయ్యా... ఇక్కడ కాలేజీలో చేరమని నాన్న పంపించాడు" చెప్పింది సుధ.

కొద్ది రోజుల్లోనే ఇంటర్‌లో సీటొచ్చింది. రోజూ కాలేజీకి వెళ్తోంది. కానీ, ఆమెకి జూనియర్ కాలేజీలో సీటైతే దొరికిందికాని ఇక్కడే ఎలాగో ఏమో! వచ్చిన రాకతోనే అసలు పని మొదలు పెట్టాడు మహానుభావుడు, చదువుకా ప్రపూ గ్రయ్యే నాటికి తిల్లిని వేయడం ఖాయం. అబ్బో ఇక నుండి అస్సలు ఛాన్స్ ఇవ్వకూడదు అని మనసులో దృఢ పర్చుకుంది. కాని ప్రదీప్ తన ప్రయత్నాలు తను చేయసాగాడు. అందరి ముందర రాముడిలా ఉండి, ఒంటరిగా ఉన్నప్పుడు కృష్ణుడి చేష్టలతో ఉడికిస్తాడు. దీనికి తోడుగా పుండు మీద కారంలా కరెంటు బిల్లు ఎక్కువ అవుతుందన్న కారణంగా ఇద్దరికి కలిపి ఒకే రీడింగ్ రూం ఏర్పాటు చేశారు. ఓ రోజు ఇద్దరూ చదువుకుంటుండగా—

కరెంటు పోయింది. ఇంట్లో వారు నిద్దట్లోనికి జారారు. అంతే ఆలస్యం చేయకుండా సువర్ణావకాశాన్ని వదలకుండా గట్టిగా వాటేసుకున్నాడు. ఆమె వారించబోయింది. కాని కుదరలేదు. ఆమె అధరాల సుధలను గ్రోలుతూ... చుంబన రాగమాలపిస్తూ... వక్షస్థలం నుంచి రక్ష కవచం తొలగించి, చేతి వేళ్లతో నాటి మధ్యన స్పర్శిస్తుంటే ఆమె ఎంతో పులకరించిపోయింది. ముద్దుల ముద్దెలతో క్రొత్త రుచులను కల్గిస్తుంటే ఆమె హద్దులు లేని అమరసుఖానికి చేరింది. అతని చేతులు నడుము తాకి క్రింద వున్న నలువల్ని తాకాయి.

వనజమ్మ వరండాలో కూర్చొని బియ్యం చేస్తుంది. అచేతనంగా ఆమె చూపులు, నా... చేసుకుంటున్న సుధ వైపుకు వెళ్లాయి, ఇది భ్రాంతి కాదుకదా! అని విశ్చేష్టురాలైయింది. గుండెలో దడ మొదలయింది.

ఈడొచ్చిన పిల్లల్ని నమ్మిన ఈ కాలానా బావ మరదల్ని ఒకే దగ్గర ఉంచడం తప్పు, అలా ఇద్దర్ని ఒకే ఇంట్లో ఉంచడం గాకుండా, చదువుకోవడానికి కూడా ఒకే గది కేటాయించడం తాము చేసిన రెండవ తప్పని గుండె బాదుకుంది. ప్రాయపు ఝరిలో యవ్వనం తొలి మజిలితో హద్దు అదుపు గట్ల మధ్యనే దాని వాహిని ఇక చేసేదేంలేక మొగుడితో చెప్పి పెళ్లి ప్రయత్నాల్లో పడిం వనజమ్మ.